తిడతారా.. కొడతారా... ఎవరైనా.. ఎప్పుడైనా...

స్థిరం లేని ఈ సివాలెందుకని నిందిస్తారా... బందిస్తారా...

హటాహుటిగా పడి లేచే కడలి అలది... బలాదూరుగా తిరిగొచ్చే గాలి తెరది...

అదే పనిగ పరిగెత్తేవెందుకని అదిగో అలాగ, అదుపే తెలీక ఉరికే కదం ఇది...

యెదలో ఇలాగ నది హొరులాగా పలికే పదం ఇది...

కృష్ణా ముకుందా మురారి... నిష్ఠూరమైనా నిజం చెప్పమన్నారు...

ఇష్టానుసారంగ పోనీలే... సాష్టాంగ పడి బక్తి సంకెళ్ళు పడతారే...

ఈ ఆలయాన... ఏ గాలిఐనా ఈల వేసేన... ఏ కేళికైన ఏ లీలకైన... ఏల కుదిరేనా...

దేవుడ్లాగ ఉంటె ప్రీడం అంత సులువా... ఆవారాగ నువు ఆనందించగలవా...

ఉష్కో అంటు ఇక ఉడాయించు మరి... అదుగో అలాగ అదుపే తెలీక ఉరికే కదం ఇది...

యెదలో ఇలాగ నది హొరులాగా పలికే పదం ఇది...

శ్రీ రాముడంటుంటె అంతా... శివ తాండవం చేస్తే చెడిపోద మరియాద...

మతిమరపు మితిమీరి పోకుండ.. అతి పొదుపు చూపాలి నవ్వైన నడకైన

ఈ ప్రేమ దాటి... నా పైకి వస్తే... లోకువైపోవ... నీ పరువు నీద, నీ పదవి నీద, ప్రజలదనుకోవ...

చిరాకుంటె మరీ పెద్ద తరహా... సరే ఐతె విను ఇదో చిన్న సలహా...

పరారైతే మరో వైపు మరి... అదిగో అలాగ... అదుపే తెలీక ఉరికే కదం ఇది...

యెదలో ఇలాగ నది హొరులాగా పలికే పదం ఇది...

అదిగో అలాగ... అదుపే తెలీక ఉరికే కదం ఇది... యెదలో ఇలాగ నది హొరులాగా పలికే పదం ఇది...

అదిగో అలాగ... అదుపే తెలీక ఉరికే కదం ఇది... యెదలో ఇలాగ నది హొరులాగా పలికే పదం ఇది...

www.telugulyrics.org